కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కేజీబీవీ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ పావీణ్య

సదాశివపేట, జూన్ 21 : సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్డులో గల కేజీబీవీ బాలికల పాఠశాలను కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యంపై కలెక్టర్ ఎంఈవో శంకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈవోను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్ లలితకు షోకాస్ నోటీసులు అందజేశారు. ఆయాశాఖల అధికారులు, కేజీబీవీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఖానాపూర్ కేలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, జూన్ 21 : సిర్గాపూర్ మండలం వాసర్ పంచాయతీ పరిధిలోని సుత్యనాయక్ తండాకు చెందిన ధూమా అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నారు. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. 12,500ను కల్హేర్ మండలం ఖానాపూర్ కేలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బాధితుడికి చెక్కును అందజేశారు. మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు బషీర్, కృష్ణాపూర్ పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, జూన్ 21 : నారాయణఖేడ్ మండలం తుర్కపల్లికి చెందిన గోవిందయ్యకు మంజూరైన రూ.53,500 సీఎం సహాయనిధి చెక్కును మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. మండలాధ్యక్షుడు పరమేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఏక్‌నాథ్‌రావు, మల్‌గొండ, చింటు నరేశ్, తుకారాం ఉన్నారు.

కేతకీని సందర్శించిన కేంద్ర ఐటీ అడిషనల్ డైరెక్టర్

సంతోష్ కుమార్ పాండేను సన్మానించిన ఈవో

ఝరాసంగం, జూన్ 21 : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం కేంద్ర ప్రభుత్వ ఐటీ అడిషనల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాండే, హెచ్‌వోడీ ప్రదీప్, అనూప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్‌లు వారికి పూలమాల సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో సుధాకర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వీరభద్రస్వామి సన్నిధిలో

గుమ్మడిదల, జూన్ 21 : బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి సన్నిధిలో అడిషనల్ డైరెక్టర్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈవో, ఆలయ కమిటీ చైర్మన్ శశిధర్ గుప్తా, మద్దిప్రతాప్‌రెడ్డి స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు.

జీరంగూడ టెంపుల్‌లో ..

అమీన్‌పూర్,జూన్ 1 : మున్సిపల్ బీరంగూడ లోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఐటీ అడిషనల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాండే హెచ్‌వోడీ ప్రదీప్, అనూఫ్ పూజలు చేశారు .కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ సభ్యులు ఈవో శశిధర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఖైదీలకు ఉచిత న్యాయసేవలు

జిల్లా జడ్జి భవానీచంద్ర

జైల్‌లో అధికారులతో మాట్లాడుతున్న జడ్జి భవానీ చంద్ర

కంది, జూన్ 21 : జైల్లో శిక్ష అనుభవిస్తూ న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జిల్లా జడ్జి భవానీచంద్ర అన్నారు. శనివారం కందిలోని సెంట్రల్ జైల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైల్‌లోని సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు వడ్డించే భోజనాన్ని రుచి చూశారు. తనిఖీలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, జైల్ సూపరింటెండెంట్ కళాసాగర్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

137వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల, జూన్ 21 : ప్యారానగర్ డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు శనివారానికి 137వ రోజుకు చేరుకుంది. ప్యారానగర్ గ్రామశివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా రైతు జేఏసీ నాయకులు రిలే నిరాహారదీక్షలు చేశారు. ప్రభుత్వం అనుమతించిన డంపింగ్‌యార్డును రద్దు చేయకుంటే సర్కారుకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

కొడకంచిలో పర్యటించిన నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సభ్యులు

జిన్నారం, జూన్ 21 : మండలంలోని కొడకంచిలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ అండ్ ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు సీఈవో రామసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బృందం గ్రామాల్లో చెరువులు కుంటలు కట్టలు వెడల్పు చేయడం చెక్ డ్యామ్‌ను నిర్మించడం వంటి పనులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు మేనేజర్ విజయ్ చందర్, అసిస్టెంట్ మేనేజర్ గజేంద్ర పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSIONS JUDGE AT: SANGAREDDY
O.S. No. 464 Of 2025

Between:
1. Smt Mandarapu Durga Kumari W/o Late Mandarapu Machara Satyanarayana, aged about 55 years, R/o H. No. 3883, Road No.9, MIG Phase-2, Vidyuth Nagar, Tellapur, Sangareddy District- 502032, Telangana. Aadhar No: 8814 3290 3331
2. Mandarapu Bala Balaji Kiran Kumar S/o Late Mandarapu Machara Satyanarayana, aged about 38 years, R/o.H.No. 3883, Road No. 9, MIG Phase 2, Vidyuth Nagar, Tellapur, Sangareddy District-502032, Telangana.Aadhar No: 9632 8647 0204
3. Satish Kumar M, S/o Late Mandarapu Machara Satyanarayana, aged about 35 years, R/o H. No. 3883, Road No. 9, MIG Phase 2, Vidyuth Nagar, Tellapur, Sangareddy District-502032, Telangana. Aadhar No: 9542 3548 6223
4. Mandarapu Sudhir Kumar, S/o. Late Mandarapu Machara Satyanarayana, aged about 33 years, R/o.H. No. 3883, Road No.9, MIG Phase 2, Vidyuth Nagar, Tellapur, Sangareddy District- 502032, Telangana. Aadhar No: 6788 3464 1366 ...Plaintiffs

AND

1. The M.R.O/Tahsildar, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana.
2. All Concerned. ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Take Notice that the Plaintiffs have filed the above Suit for declaring them as Legal Heirs of Late Mandarapu Machara Satyanarayana in respect of following property.

SUIT SCHEDULE PROPERTY

All that the House bearing No. MIG-3883, Phase-II measuring total area 200 Sq. yards equivalent to 167.5 Sq. mtrs., with plinth area 666 sft, roof covered with RCC in Sy. Nos. 307P, 308P, 309P, 310P, 311P, 312P, 313P, 314P, 315P, 316P, 317P, 318P and 319P situated at Tellapur Village, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana State and bounded by:BOUNDARIES: NORTH: MIG 3884, SOUTH:MIG 3882, EAST: ROAD,WEST:MIG 3971.,

If any person/s have any objection, interest or any claim, are hereby informed to appear before the Hon'ble Court on 31-07-2025 at 10-30 AM either in person or through an advocate, failing which the matter will be decide on the material available on record.

//BY ORDER OF THE COURT//

B.R. PRAMOD KUMAR, K.L.V. PRASAD
Advocates
Flat No.408, TEJA's HARI VILLU. Near Excise Police Station, Manjeera Road, Huda Colny, Chandanagar. Hyderabad- 500050. Ph:9866032875

కురుమ సంఘం కమిటీ ఎన్నిక

రామచంద్రపురం, జూన్ 21: రామచంద్రపురం కురుమ సంఘం కమిటీ సమావేశాన్ని శనివారం వెలిమల గ్రామం బీరప్ప ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగడ్డ నగేశ్, జిల్లా కో-ఆర్డినేటర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఆశంగారి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా బిసా శ్రీనివాస్, కార్యదర్శిగా రవికుమార్, సహాయ కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా అశోక్, సలహాదారుగా మల్లేశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాశ్ మల్లన్న శ్రీకాంత్ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మడిదల: ప్రాథమిక పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

గీతంలో యోగాలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది

సిర్గాపూర్ : యోగా డే లో సూర్య నమస్కారం చేస్తున్న విద్యార్థులు

సంగారెడ్డి కలెక్టరేట్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

యోగాతో ఆరోగ్యం

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన యోగాలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని యోగా చేశారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు.

-సంగారెడ్డి జిల్లానెట్ వర్క్, జూన్ 21

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో యోగాసనాలు వేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎస్ రామకృష్ణారావు, అధికారులు

ఝరాసంగం: దత్తగిరిలో విద్యార్థులతో యోగాసనాలు వేయిస్తున్న పీఠాధిపతి మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి మహారాజ్



రామచంద్రాపురం : బెల్‌లో యోగా చేస్తున్న ఉద్యోగులు

అమీన్‌పూర్ : జీరంగూడ అకాడమిక్ నిర్వాహకులు చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు

జహీరాబాద్ : బిడ్గి డీడీఎస్-కేవీకే కేంద్రంలో యోగా పై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్

కోహీర్ : దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

జిన్నారం: చెట్ల పోతారం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా అక్షరాలతో యోగా ఆకారాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విద్యాభివృద్ధి కోసం దాతలు సహకరించాలి

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎస్సై

మనూరు, జూన్ 21 : గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని మనూరు ఎస్సై కోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మనూరు మండల పరిధిలోని తిమ్మాపూర్ పాఠశాలలో సేవోద్గం ఫౌండేషన్ సభ్యులు జయశ్రీ, కార్తీక్, చంద్రశేఖర్ ఆచార్య ఆధ్వర్యంలో రూ.15వేల విలువ గల బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన విద్యార్థులు ఉంటారని అలాంటి విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు చందర్‌రావు, గణేశ్, నారాయణరావు, తుకారాం, రాజు, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్

పటాన్‌చెరు, జూన్ 21 : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని ఏరియా సర్కారు దవాఖాన ఎదుట ఉన్న కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సార్ ఎన్నో కార్యక్రమలు చేశారన్నారు. సార్ సేవలు తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు గుర్తుగా ఉంటాయని తెలిపారు. పటాన్‌చెరు పట్టణ అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, జూన్ 21: ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంత్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, ఉద్యమనాయకుడు మందభాస్కర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, మొగులయ్య, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, కుమ్మరి ఆంజనేయులు, పాన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, చంద్రారెడ్డి, బీరప్ప పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

అమీన్‌పూర్, జూన్ 21 : అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సన్‌షైన్ హిల్ కౌంటీ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో డ్రైనేజ్ పైపులైన్ పనులపై అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదే మార్గంలో మున్సిపల్ నీటి పైపులైన్ల, నీటి సంపులు, సమస్యలు ఉన్నాయని వాటి ని సైతం పరిష్కరించాలని కోరారు. ఝాన్సీరాణి, చంద్రమోహన్, పుల్లారెడ్డి, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక

జహీరాబాద్, జూన్ 21 : జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డులో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఉమహేశ్వర్‌రావు అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని పలు వార్డులో శానిటేషన్ విభాగంగ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వురుగా ఆటోలకు ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వార్డులో పుడ్‌మేళాను నిర్వహించారు. పలు వార్డులో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముగ్గులు వేసి పనులను ప్రారంభించారు.

వివాహిత ఆత్మహత్య

జిన్నారం, జూన్ 21 : వలస కుటుంబానికి చెందిన ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో శనివారం చోటుచేసుకుంది. సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన సద్దాం అన్సారి భార్య అమాన్ ఖాతూమ్ (23) కూతురు, ఇద్దరు కుమారులతో కలిసి గడ్డపోతారంలో నివాసముంటున్నారు. ఉన్నట్టుండి భార్య అమన్ ఖాతూమ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రవీందర్ రెడ్డి, ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆత్మహత్యకు గల కారణాలపై ప్రాథమిక విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలి పర్యటన

చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న కమిషన్ సభ్యురాలు వందన

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 21 : తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ శనివారం జిల్లాలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలెక్టరేట్‌లో కలిసి పలు విషయాలపై చర్చించారు. అంతకుముందు మండల పరిధిలోని కొత్తాపూర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లల ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అక్కడి నుంచి సంగారెడ్డిలోని బాల సదనం సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.సఖీ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి, డీసీపీవో రత్నం, సీడీపీవో చంద్రకళ, సీడబ్ల్యూసీ మెంబర్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి

కొండాపూర్, జూన్ 21 : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గారాకుర్తిలో వ్యాధినిరోధక వాక్సిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం రోగనిరోధక శక్తి టీకాలు వేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ప్రతి చిన్న పిల్లలకు టీకాలను వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్న పిల్లలకు వేసే వ్యాక్సినేషన్ టీకాలు వేసి రికార్డులను పరిశీలించారు. చిన్న పిల్లలకు భవిష్యత్‌లో రోగాల బారిన పడకుండా పిల్ల శరీరంలో యాంటీబాడీస్‌ను పెంచాడానికి టీకాలు పని చేస్తాయని, ప్రభుత్వ దవాఖాన అధ్వర్యంలో వేసే టీకాలను చిన్నారులకు తల్లిదండ్రులు వేయించేకోవాలన్నారు. వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో అంజమ్మ

రాయికోడ్, జూన్ 21 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఐసీడీఎస్ సీడీపీవో అంజమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఉన్న నాలుగు అంగన్‌వాడీ కేంద్రలను పరిశీలించి, రెండో అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ఇటీవల ఉద్యోగ విరామణ చేయడంతో 4వ కేంద్రం టీచర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతరం మొదటి అంగన్‌వాడీ సెంటర్ టీచర్ సక్కుబాయి అధ్వర్యంలో తల్లులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడారు. సమవేశంలో మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు కె.సక్కుబాయి, లలిత, తదితరులు ఉన్నారు.

రైతులను మోసం చేయడం తగదు..

జిన్నారం మహాధర్నాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జూన్ 21: రాష్ట్రంలో కట్టెతుపాకీ మాటలు ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సర్కారుకు సూచించారు. రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి చివరకు రూ.12 వేలే ఇస్తానని చెప్పి ఇప్పుడు అవి కూడా ఇయ్యమని రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రైతు భరోసా రైతాంగానికి ఇవ్వాలని జిన్నారం మండల కేంద్రంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన మహా ధర్నాలో గుమ్మడిదల మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. రైతు రాజు అన్న మీకు రైతులను మోసం చేయడం తగదన్నా రు. గుమ్మడిదల మండలకేంద్రంలో 109 సర్వే నంబర్‌లోని అసైన్డ్‌భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఈవో

సిర్గాపూర్, జూన్ 21: మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలను ఎంఈవో నాగారం శ్రీనివాస్ తనిఖీ చేశారు. స్థానికంగా విద్యార్థుల సంఖ్య, అర్హత గల ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు రికార్డులు కూడా పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో యూనిఫామ్, పుస్తకాలను విద్యార్థులకు విక్రయించారాదని, స్కూల్ యాజమాన్యానికి హెచ్చరించారు. అదనపు ఖర్చులంటూ అధికంగా ఫీజులు వసూలు చేయరాదని సూచించారు. ఆయన వెంట సీఆర్‌పీ శివకుమార్ స్వామి, సిబ్బంది ఉన్నారు.

అధిక దిగుబడులు సాధించాలి

కోహీర్, జూన్ 21 : చెరుకు పంటను సాగు చేస్తున్న రైతులందరూ అధిక దిగుబడులు సాధించాలని పూణె శాస్త్రవేత్త డాక్టర్ సురేశ్ మాణె పాటిల్ అన్నారు. శనివారం మండలంలోని మనియార్‌పల్లి గ్రామంలో గోదావరి గంగా ఆగ్రో ప్రొడక్ట్స్ చక్కెర పరిశ్రమ ఆధ్వర్యంలో చెరుకు పంట సాగుపై అవగాహన కల్పించారు. పరిశ్రమ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

తాగునీటికి అవస్థలు

నాగల్‌గిద్ద, జూన్ 21 : విద్యార్థులకు నీటి కుళాయిల వద్ద తాగు నీటి కోసం తీవ్రఅవస్థలు ఎదుర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తాగునీటి కుళాయిల వద్ద పరిస్థితి అధ్వానంగా మారింది. దీంతో విద్యార్థులు కాళ్లు చేతులు కడుక్కోవడానికి, మధ్యాహ్న భోజనం చేశాక తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని విద్యార్థుల తల్లి దండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

తీర్థయాత్రలకు ఆర్టీసీ బస్సులు

నారాయణఖేడ్, జూన్ 21: నారాయణఖేడ్ నుంచి తీర్థయాత్రలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. కాళేశ్వరం మొదలుకొని వేములవాడ, కండగట్టు, ధర్మపురి, రామగుండం, మిడ్‌మానేరు డ్యామ్, వరంగల్, సిద్దిపేట్, మెదక్, ఏడుపాయలు ప్రదేశాలను 36 గంటల్లో సందర్శించే విధంగా ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందన్నారు. ఇందుకు గాను ఒకరికి ఎక్స్‌ప్రెస్ బస్సుకు రూ.1400, డీలక్స్ బస్సుకు రూ.1600 టికెట్ నిర్ణయించారు. సదరు బస్సు ఈనెల 27న ఉదయం 8 గంటలకు నారాయణఖేడ్ నుంచి బయలుదేరి 28వ తేదీ సాయంత్రం తిరిగి చేరుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.